## డిప్లమో ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ - ద్వితీయ సంవత్సర పబ్లిక్ పరీక్షలు

## పేపర్ 5 - ప్రాథమిక తరగతుల్లో పరిసరాల విజ్ఞాన అధ్యాపన శాస్త్రం (IIIto V classes)

## మోడల్ పేపర్

## పార్టు - ఎ & బి

**కాలం: 2 గం. 30 ని. + 30 ని. = 3 గంటలు** **గరిష్ఠ మార్కులు 60+10 = 70 మార్కులు**

**సూచనలు :**

1. విభాగం 'ఎ' లోని ప్రశ్నలకు మెయిన్ సమాధాన పత్రంలో జవాబులను రాయండి.
2. విభాగం 'బి' ప్రశ్నల జవాబులను అదే ప్రశ్నాపంత్రంలో రాసి, 'ఎ సమాధాన పత్రంలో దారం సహాయంతో జతచేసి ఇన్విజిలేటర్ గారికి అందజేయండి'

---

<u>Part - A</u>

Time 2 1/2 hours Marks : 60

<u>SECTION - A (వ్యాసరూప ప్రశ్నలు)</u>

**సూచనలు:**

1. ప్రశ్నాపత్రంలో పార్ట్ - ఎ, పార్ట్ - బి అనే రెండు విభాగాలు వుంటాయి.
2. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలి.
3. వ్యాసరూప ప్రశ్నలకు మాత్రమే అంతర్గత ఎంపిక వుంటుంది.
4. ప్రశ్నాపత్రం చదవడానికి, అర్థం చేసుకోవడానికి 15ని॥ సమయం కేటాయించబడింది.

I. **క్రింది ప్రశ్నలకు 50-60 పంక్తులకు మించకుండా రాయండి** **3 × 8 = 24**

1) మూడవ తరగతి విద్యార్థుల కోసం 'మనం ఆహారాన్ని ఎందుకు వండి తినాలి' అనే పాఠ్యాంశ భావానికి ఒక చక్కటి పాఠ్యపథకాన్ని తయారుచేయండి.

**(లేదా)**

ప్రాథమిక విజ్ఞాన పాఠ్యపథకం లేని సోపానముల ప్రాముఖ్యతను చర్చించండి.

2) ప్రాథమిక తరగతులకు పరిసరాల విజ్ఞాన బోధనలో ఏవైనా నాలుగు ప్రక్రియా నైపుణ్యాలను వివరించండి.

**(లేదా)**

పరిసరాల విజ్ఞావ బోధనాక్రమంలో శోధణ నిర్వహణా మార్గాలను వివరించండి.

3) పరిసరాల విజ్ఞాన బోధనలో నిర్మాణాత్మక మదింపు సాధనాలను వివరించండి.

**(లేదా)**

పరిసరాలవిజ్ఞాన బోధనలో నిరంతర సమగ్రమూల్యాంకనం యొక్క విశిష్టతను చర్చించండి.

## SECTION - B (సంక్షిప్త ప్రశ్నలు)

**సూచనలు:** **1. క్రింది ప్రశ్నలన్నింటికీ జవాబులు రాయండి.**

**2. ప్రతి జవాబుకు 4 మార్కులు.**

**3.ప్రతి ప్రశ్నకు జవాబును 1 పేజికి మించకుండా లేదా 15-20 పంక్తులలో రాయండి.**

II. **క్రింది ప్రశ్నలకు 20 పంక్తులు మించకుండా సమాదానాలు రాయండి.** **6 × 4 = 24**

4) జాతీయ విద్యా ప్రణాళికా చట్రం - 2005 ప్రకారం పరిసరాల విజ్ఞాన బోధనా లక్ష్యాలను తెలపండి.

5) ప్రాథమిక తరగతుల విద్యార్థులలోని అంతర్గత సామర్ధ్యాలను అర్థం చేసుకోవడంలో ఉపాధ్యాయుని పాత్రను గూర్చి తెలపండి.

6) పరిసరాల విజ్ఞాన తరగతి నిర్వహణలో ఐ సి టి పాత్రను చర్చించండి.

7) పరిసరాల విజ్ఞాన బోధనలో విద్యా ప్రమాణాలను క్లుప్తంగా తెలపండి.

8) స్పందనాత్మక బోధన, అభ్యసనాలను గూర్చి క్లుప్తంగా తెలపండి.

9) పరిసరాల విజ్ఞాన బోధనలో సమవయస్కబృంద అభ్యసనం యొక్క పాత్రను గూర్చి తెలపండి.

## SECTION - C (లఘు సమాధాన ప్రశ్నలు)

**సూచనలు:** **1. క్రింది ప్రశ్నలన్నింటికీ జవాబులు రాయండి.**

**2. ప్రతి జవాబుకు 2 మార్కులు.**

**3.ఒక్కొక్క జవాబును 8-10 పంక్తులుకు మించకుండా రాయండి.**

III. **క్రింది ప్రశ్నలకు 10 పంక్తులు మించకుండా సమాధానాలు రాయండి.** **6 × 2= 12**

10) కార్యాత్మక పరిశోధనను గూర్చి క్లుప్తంగా తెలపండి.

11) 'భావనా చిత్రాలు' (కాన్‌సెప్ట్ మ్యాప్స్) అనగా నేమి?

12) పరిసరాల విజ్ఞానం యొక్క పరిధిని గూర్చి క్లుప్తంగా తెలపండి

13) పరిసరాల విజ్ఞాన బోధనకు ఉపయోగపడే ఏవైనా నాలుగు బోధనా వనరులను పేర్కొనండి.

14) మదింపు ప్రక్రియలో పరిపుష్టి అవసరాన్ని తెలపండి

15) మంచి పరిసరాల విజ్ఞాన తరగతి గది లక్షణాలను నాల్గింటిని తెలపండి.

**సమయం: 30ని॥** **పార్ట్ - బి** **(10 మార్కులు)**

**సూచనలు:**

I. **క్రింది ప్రశ్నలన్నింటికి సంబంధించి సూచనల ఆధారంగా జవాబులు రాయండి.**

1. శాస్త్రానికి పునాదిగా చెప్పబడేది ( )

   ఎ) ప్రయోగాలు బి) జ్ఞానం సి) పరిశీలన డి) పరికల్పన

2. అభ్యసనానికి మూలం ( )

   ఎ) అవసరం బి) ఆలోచన సి) కోరిక డి) ఆసక్తి

3. కొత్త పరిస్థితులతో సర్దుబాటు చేసుకోవడాన్ని పియాజె ఇలా తెలిపారు ( )

   ఎ) అనుకూలత బి) అసంకల్పిత చర్య సి) సాంశీకరణం డి) సర్వాత్మవాదం

4. ఫార్గో ప్రకారం క్రింధి వానిలో సాంఘిక ప్రయోగశాల ( )

   ఎ) గ్రంథాలయం బి) కుటుంబం సి) విజ్ఞానశాస్త్రప్రయోగశాల డి) సమాజం

5. వినడం వలన నేర్చుకొనే జ్ఞాన శాతం ( )

   ఎ) 3.5% బి) 11% సి) 83% డి) 1.5%

6. సైన్స్ పాఠ్యప్రణాలికకు ఎన్ సి ఎఫ్ – 2005 సూచించి మార్గదర్శక సూత్రం కానిది ( )

   ఎ) బయట జీవితాన్ని బోధనతో అనుసంధానించాలి

   బి) కంఠస్తం చేసే పద్ధతి నుండి బోధన దూరం చేయాలి

   సి) సంపూర్ణ వికాసానికి తోడ్పడేలా పాఠ్యాంశాన్ని రూపొందించాలి.

   డి) పరీక్షలు కఠినంగా ఉండాలి.

7. హెర్బార్ట్ పాఠ్యపధక రచనలో ప్రథమ సోపానం ( )

   ఎ) హాజరు పరచడం బి) సన్నాహం సి) అన్వయం డి) సంసర్గం

8. ఈ క్రింది వాటిలో సహజ అభ్యాసకుని లక్షణం కానిది ( )

   ఎ) అన్వేషించడం బి) ప్రతిస్పందించడం సి) ఆలోచన లేకపోవడం డి) విశ్లేషించడం

9. ఒక విద్యార్థి నిగమానాత్మక ఆలోచనను ప్రదర్శించేదశ ( )

   ఎ) ఇంద్రియచాలక దశ బి) పూర్వ ప్రచాలక దశ సి) మూర్త ప్రచాలక దశ డి) అమూర్త ప్రచాలకదశ

10. నిర్మాణాత్మక మదింపు సాధనం కానిది ( )

    ఎ) పిల్లల భాగస్వామ్య ప్రతిస్పందనలు బి) రాత అంశాలు

    సి) ప్రాజెక్ట్ కృత్యాలు డి) వార్షిక పరీక్ష

II. **ఖాళీలను పూరించండి**

11. తరగతిలోని ఒక విద్యార్థి మరొక విద్యార్థి లేదా ఎక్కువ మంది విద్యార్థులకు అభ్యసింపజేసే సన్నివేశాన్ని .......................... అంటారు.

12. అంత్యప్రవర్తన – ప్రవేశ ప్రవర్తన = ..........................

13. ప్రాథమిక విజ్ఞానశాస్త్ర బోధన పేటికలో వస్తువుల సంఖ్య ..........................

14. "సమాజ సమస్యల పట్ల సహనాన్ని చూపడం" బెంజిమన్ బ్లూమ్ వర్గీకరణ ప్రకారం .......................... రంగానికి చెందినది

15. "విద్యార్థి చూడగల, పర్సపర సంబంధం గల పాఠ్యవిషయం గల సమైక్యమైన భాగం ఒక యూనిట్" అని .......................... నిర్వచించెను

## III. జతపరచండి

| <u>ఎ</u> | | <u>బి</u> |
|---|---|---|
| 1. ప్రక్రియా నైపుణ్యం | ( ) | ఎ) భారత్వ పట్టికలు |
| 2. నిర్మాణాత్మక మదింపు | ( ) | బి) సన్నాహం |
| 3. బౌద్ధిక వనరులు | ( ) | సి) వర్గీకరణ |
| 4. బ్లూప్రింట్ | ( ) | డి) ఆగమనం |
| 5. బోధనా విధానం | ( ) | ఇ) నోటుపుస్తకాలు |
| | | ఎఫ్) శాస్త్రవేత్తలు |
| | | జి) టెర్మ్ పరీక్షలు |